# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 377 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 8-3 -2025 | వెల : .రూ. 5.00


# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు




## డీలిమిటేషన్ తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు

- దక్షిణ భారతంలో బీజెపీకి 29 ఎంపీ సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం
- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ మార్చి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు.

-మిగతా 2 లో




## 10 న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

### ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

హైదరాబాద్,

గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు.

-మిగతా 2 లో



## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా

-మిగతా 2 లో




## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

- ఇద్దరు నాన్‌క్యాడర్ ఎస్పీలు కూడా..
- కరీంనగర్ సీపీగా గౌస్ ఆలం
- నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య
- రామగుండం సీపీగా అంబర్‌కిషోర్ ఝా

హైదరాబాద్,మార్చి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్

-మిగతా 2 లో

## నేడు అఖిలపక్ష భేటీ



- ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్
- కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి

హైదరాబాద్,మార్చి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

పార్లమెంట్ మలివిడత సమావేశ్యాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు.

-మిగతా 2 లో



## మహిళల సాధికారితకు పెద్దపీట

- వారు స్వయం శక్తితో ఎదగాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ రాజ్యంలో మహిళల ఆర్థికాభివృద్ధి
- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీతక్క

హైదరాబాద్,

రాషట్ర మహిళలకు మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన

-మిగతా 2 లో



## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

- ఏప్రీల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం

హైదరాబాద్ :

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ

-మిగతా 2 లో

## ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

- 5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్
- కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం
- సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం

హైదరాబాద్,మార్చి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది.

-మిగతా 2 లో



# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

(మొదటి తరువాయి)

ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా

ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోదీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

(మొదటి తరువాయి)

అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# నేడు అఖిలపక్ష భేటీ

(మొదటి తరువాయి)

అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.

అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు

# ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

(మొదటి తరువాయి)


దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సామ కృషి కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామా రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# 10 న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

(మొదటి తరువాయి)

గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

# తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ




(మొదటి తరువాయి)

ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

# మహిళల సాధికారితకు పెద్దపీట



(మొదటి తరువాయి)

వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అభిప్రాయపడ్డారు. పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని సీతక్క చెప్పారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. 21 వేల కోట్లకు పైగా రుణాలిచ్చాం.. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

(మొదటి తరువాయి)

రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## తెలుగు పంచాంగం 8/3/2025,శనివారం



సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:30
సూర్యాస్తమయం: సాయంత్రం 6:18
తిథి:
షష్ఠి (శుక్ల పక్షం)
ప్రారంభం: మార్చి 7 సాయంత్రం 5:14
ముగింపు: మార్చి 8 సాయంత్రం 3:12
నక్షత్రం:
మృగశిర (మృగశిరం)
ప్రారంభం: మార్చి 7 రాత్రి 11:32
ముగింపు: మార్చి 8 రాత్రి 11:28
శుభ సమయాలు:
అమృతకాలం: మధ్యాహ్నం 12:00 నుండి 1:30 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:05 నుండి 12:51 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 9:00 నుండి 10:30 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:30 నుండి 3:00 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 6:30 నుండి 7:15 వరకు, మధ్యాహ్నం 12:51 నుండి 1:38 వరకు
వర్జ్యం: సాయంత్రం 4:00 నుండి 5:30 వరకు

## వివిధ శంకుస్థాపనలు చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, మార్చి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కల్వకుర్తి శాసనసభ సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి గారు మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో ఆరోగ్య ప్రాథమిక ఉపకేంద్రం శంకుస్థాపన చేశారు రఘుపతి పేట గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు మరియూ సీసీ రోడ్ల కు శంకుస్థాపన చేశారు సుద్ధకల్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రఘుపతి పేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని అని హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చేపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ , మాజీ జడ్పీటీసీ నెరవేట్ల అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, మార్చి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గ్రామాల అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని చప్టా తాండలో రూ. 5 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, గ్రామాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి ఇంటికి మంచినీటి వసతి, సీసీ రోడ్లను అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ అభిషేక్, ఎంపిఓ వినోద, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మాజీ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, పార్టీ అధ్యక్షుడు జగన్, మనయ్య, రాములు, విజయ్ రాథోడ్, రాంజ్యా, బాబా భాస్కర్, మల్లేష్, శంకర్, హరిలాల్, కిషన్, రాజ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి తాళాలు వేసిన ఇళ్లే దొంగల లక్ష్యం




**షాద్‌నగర్, మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాత్రి తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి, విలువైన వస్తువులను దొంగలించేవారు ఇద్దరు నిందితులు షాద్‌నగర్ పోలీసుల చేతికి చిక్కారు. ఫిబ్రవరి 26న ప్రశాంత్ నగర్ కాలనీలో క్షణమోని నర్సింలు అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నర్సింలు తన తమ్ముడి వివాహానికి కుటుంబంతో సహా స్వగ్రామానికి వెళ్ళి, తిరిగి వచ్చినపుడు తన ఇంటి తలుపులు విరగ్గొట్టబడి ఉండడం, బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. దర్యాప్తు సందర్భంగా పోలీసులు టెక్నికల్ ఆధారాలు సేకరించి, నిందితులు ప్రదీప్ సూర్యవంశీ మరియు అమిత్ చౌహాన్‌లను అరెస్టు చేశారు. నిందితులు రాత్రి తాళాలు వేసి ఖాళీగా ఉన్న ఇళ్లను ఎంచుకొని, తలుపులు విరగ్గొట్టి విలువైన వస్తువులను దొంగిలించేవారని విచారణలో ఒప్పుకున్నారు.
నిందితుల వద్ద నుండి దొంగతనానికి సంబంధించిన బంగారు ఆభరణాలు, వెండి మూతలు మరియు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు శంషాబాద్ డీసీపీ రాజేశ్ పర్యవేక్షణలో, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ నరసింహ గౌడ్, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి నేతృత్వంలో, ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, క్రైం డీఎస్ఐ శివ రెడ్డి ఆధ్వర్యంలో ఛేదించారు. కేసు పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన పోలీసు బృందానికి ప్రత్యేక ప్రశంసలు అందాయి. ఈ కేసు ఛేదన ద్వారా షాద్‌నగర్ పోలీసులు తమ సమర్థతను మరోసారి రుజువు చేశారు. ప్రజలకు రాత్రి వేళ భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

## లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను త్వరగా పూర్తి చేయండి

**- ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, రామ్మోహన్ రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,రామ్మోహన్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జాని కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా షాద్ నగర్ నియోజకవర్గం లోని ఆరు మండలాలతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మేలు జరుగుతుందని ఈ లేఖలో పేర్కొన్నారు. త్వరలో బడ్జెట్ కేటాయింపులు చేసి లాక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని కోరారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు**




**కల్వకుర్తి, మార్చి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుద్ధ్య సిబ్బందిగా, వాటర్ మెన్స్, ట్రాక్టర్ డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్లుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా ఐదు లక్షల రూపాయలు, ఇన్సూరెన్స్, ఈపీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు, బకాయిలు లేకుండా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి వారికి నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేష్, కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు అర్జున్, మైసమ్మ, మంజుల, కృష్ణమ్మ, లక్ష్మమ్మ, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సింగం శ్రీనయ్య



**ఆమనగల్,మార్చి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన వల్లపుదాస్ జంగయ్య గౌడ్ - రాణి ల కూతురు భవిష్య, ప్రథమ పుట్టినరోజు మహోత్సవ వేడుకలు శుక్రవారం అమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో సింగం శ్రీనయ్య ఫంక్షన్ హాల్లో కన్నుల పండుగ జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సింగం శ్రీనయ్య, నాయకులు వల్లపుదాస్ వీరేష్ గౌడ్, శేఖర్ గౌడ్, గ్రామ పెద్దలు హాజరై చిన్నారి భవిష్యను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వల్లపుదాస్ సత్యమ్మ - బాలయ్య గౌడ్, కర్నాటి కృష్ణ గౌడ్, బర్ల వేంకటయ్య, శ్రీను గౌడ్, తిరుపతి గౌడ్, కోండల్ గౌడ్, శేఖర్, బాల్ రామ్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోతుగంటి అశోక్ ను అభినందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం

**కడ్తాల్, మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడ్డ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పంది పెంటయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోసం కడ్తాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఆయనను పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తగా గుర్తించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో, పోతుగంటి



అశోక్‌కు రెండోసారి ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంది పెంటయ్య, నాగరి ప్రీతం, కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలో అన్నాస్ పల్లి మాజీ సర్పంచ్ శంకర్, తలకొండపల్లి మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏదుల



శంకర్, యాచారం మండల అధ్యక్షులు మస్కు నరసింహ, మాడుగుల ఎస్సీ సెల్ అధ్యక్షులు బికయ్య, జింకల భాస్కర్ రావు, జగన్ గౌడ్, కొర్వల్ సుధీర్ రెడ్డి, శీను నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మార్చి 31 చివరి నాటికి 25 శాతం రాయితీ తో ఎల్.ఆర్.ఎస్ చేయించుకోండి

**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి మార్చి 07 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** ఎల్. ఆర్.ఎస్ లేని వారు మార్చి 31 తర్వాత ఇల్లు కట్టుకోవాలనుకుంటే ఎలాంటి రాయితీ లేకుండా ప్రస్తుత మార్కెట్ వాల్యూ కు 14 శాతం పెనాల్టీతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది ఎల్.ఆర్.ఎస్ ఉంటేనే ప్లాటుకు రక్షణ ఉంటుందని,కచ్చా లేఅవుట్లలో ప్లాట్ ల క్రమబద్ధీకరణకుప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ సదవకాశాన్నికొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మార్చి 31 నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు . శుక్రవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఎల్.ఆర్.ఎస్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి వీసీ లో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొన్న వారు తప్పనిసరిగా ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసి క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి 25% రాయితీ కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ఆగస్టు 26, 2020 తర్వాత జరిగినటువంటి సెల్ డీడ్స్, గిఫ్ట్ సెటిల్మెంట్స్, పార్టిషన్ డాక్యుమెంట్స్ లలో ప్లాట్ ఓనర్స్ ఉంటే ఇది వారికి చివరి అవకాశం అని చెప్పారు. ఈ అవకాశం మార్చి 31 తారీకు వరకే ఉందని , ఆ తర్వాత మళ్లీ ఈ డిస్కౌంట్ ఉండదని చెప్పారు. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోకపోతే తర్వాత అమ్మడము, కొనడం వంటివి చేయడానికి వీలుండదని చెప్పారు. జిల్లాలో 48 వేల మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 160 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులందరు పేమెంట్లు చేసి ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునే విధంగా నోటీసులు పంపించాలని, కాల్సు ద్వారా కూడా సమాచారాన్ని తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. వార్డ్ ఆఫీసర్ల ద్వారా దరఖాస్తుదారులందరికీ ఫోన్లు చేసి సమాచారం అందించాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, ఎల్టిపీలకు, రైటర్ లు, బిల్డర్లు, ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలనుకునేవారు తమ ఇంటి వద్దనే వెబ్సైటు లో సిటిజెన్ లాగిన్ లో తమ మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయి పేమెంట్ చేయవచ్చు అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయానికి, లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి కూడా ఎల్ఆర్ఎస్ పేమెంట్లు చేయవచ్చని చెప్పారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## సచివాలయంలోఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ సమావేశం...

**-డిఎ, పిఆర్సిల ఊసే లేదు**

**-కేవలం పెండింగ్ బిల్లులకే పరిమితం చేసి మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి...**

**-టి పి టి ఎఫ్ నుండి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి...**



**హైదరాబాద్, మార్చి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెండింగ్ బిల్లులను 16 నెలల్లో నెలకు 500 కోట్ల చొప్పున విడుదల చేస్తామన్న ఉపముఖ్యమంత్రి ఏప్రిల్ నెల నుండి ఏ నెల కానెల బిల్లులను పెండింగ్ లేకుండా విడుదల చేస్తామని ప్రకటించినారు. పెండింగు బిల్లులను ప్రాధాన్యాతా వారిగా చెల్లిస్తామని, ఇందుకు ఉద్యోగ సంఘాలనుండి 4గురు ప్రతినిధులతో చర్చిస్తామని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. ఇతర ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై మంత్రుల ఉప కమిటీలో చర్చిద్దాం అన్నారు. సమావేశ నిర్ణయాలపై టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి అసంతృప్తి వ్యక్తం చేశారు.పెండింగు బిల్లులను 16 నెలల్లో ఇవ్వడం వల్ల ఉపాధ్యాయులు అనేక ఆర్థిక ఇబ్బందులకు లోనవుతారు.

# అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో భర్తను హత్యచేయించిన భార్య

**-కేసును చేదించిన వనపర్తి పోలీసులు**

**-మీడియా సమావేశంలో డిఎస్పీ. వెంకటేశ్వర్ రావు**




**వనపర్తి,మార్చి 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో భర్తను దారుణంగా హత్య చేయించింది.వనపర్తి జిల్లా పానగల్ మండల కేంద్రంలో ఈ నెల 1న తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో హత్యకు గురైన రహమతుల్లా (44) హత్య కేసులో నిందితులు రహమతుల్లా భార్య పర్వీన్ బేగం, ఆమె ప్రియుడు పానగల్ మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర ,హత్యకు సహకరించిన ప్యాట కురుమూర్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హత్యకు సంబంధించిన వివరాలు వనపర్తి డిఎస్పీ.వెంకటేశ్వర్ రావు వెల్లడించారు.12 సం: రాల క్రితం కర్నూల్ పట్టణానికి చెందిన ఎండి రహమతుల్లకు పర్వీన్ బేగంతో వివాహం జరిగింది.వారికి ఒక అబ్బాయి, ఇద్దరు ఆడ పిల్లలు సంతానం కలరు. వారికి పెండ్లి అయిన తరువాత రెండేళ్లు కర్నూల్ పట్టణంలో ఉన్నారు.వారిద్దరి మధ్య సంసారం విషయంలో గొడవలు వచ్చాయి.పదేళ్ళ క్రితం భార్య భర్తలు పిల్లలతో కలిసి ఆమె తల్లి గ్రామమైన పానగల్ కు వచ్చి సంతబజార్ కు దగ్గరలో కిరాయి ఇంటిలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.పర్వీన్ భర్త పెయింటింగ్, మటన్ కటింగ్ పని చేస్తుండగా...ఆమె సంతబజార్ నందు ఒక టైలర్ షాప్ లో టైలరింగ్నేర్చుకుంటుంది.టైలరింగ్ షాప్ పక్కన వుండే కిరాణం షాపు నడుపుచున్న ( A-1) కుమ్మరి రాఘవేంద్రతో పరిచయమైంది.వారిద్దరి మధ్య అక్రమ సంబంధం ఏర్పడటంతో పర్వీన్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాఘవేంద్రను ఇంటికి పిలిచేది..అదే క్రమంలో ఒక నెల తరువాత పర్వీన్,ప్రియుడు రాఘవేంద్ర ఇంటిలో ఉండగా ఆమె భర్త రహమతుల్లా వారిని చూసి పట్టుకొని వారిద్దరిని కొట్టాడు.అట్టి విషయంలో ఆమె భర్త రహమతుల్ల పానగల్ గ్రామంలో పీర్ల చావిడి నందు ఇరువురి కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి వారిని మందలించాడు.వారి అక్రమ సంబంధం మనసులో పెట్టుకొని ఆమె భర్త రహమతుల్లా తరుచూ ఆమెను చిత్రహింసలు పెడుతుండేవాడు.రాఘవేంద్రతో కూడా గొడవ పెట్టుకొనేవాడు.ఆమె భర్త బ్రతికున్నంత కాలం వారికీ ఇబ్బందులు తప్పవని భావించి,ఎలాగైనా సరే రహమతుల్లాను చంపమని లేదా ఆమెను ఎక్కడికైనా తీసుకెళ్ళమని రాఘవేంద్రతో చెప్పేది.అక్రమ సంబందానికి భర్త అడ్డు తొలగించేదుకు ప్రియుడు రాఘవేంద్ర తనకు పరిచయమున్న కురుమూర్తితో అట్టి విషయం చెప్పాడు.దానికి కురుమూర్తి రాఘవేంద్రకు ఇవ్వవలసిన డబ్బులు మాఫీ చేస్తానని చెప్పటంతో కురుమూర్తి కూడా అందుకు ఒప్పుకున్నాడు.అందుకు ఆమె కూడా భర్త హత్యకు అంగీకరించింది.వారు అనుకున్న పథకం మార్చి1తెల్లవారుజామున 4:00 గంటల సమయంలో రాఘవేంద్ర, కురుమూర్తిని రహమతుల్ల ఇంటికి పంపించాడు.రహమతుల్లాతో గొర్రెను కోసేది ఉందని చెప్పి తన వెంట తీసుకొని పానగల్ గ్రామ శివారులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర ఉన్న కేఎల్ఐ కాలువ దగ్గరకు తీసుకెళ్లాడు.అప్పటికే రాఘవేంద్ర తన బైకుపై అక్కడికి వచ్చి వారికీ కనిపించకుండా దాక్కున్నాడు.వెనకాల నుంచి వచ్చి రాఘవేంద్ర, రహమతుల్లా చేతిలో ఉన్న కత్తిని లాగి విసిరేశాడు.అనంతరం కిందపడేసి రహమతుల్లా అరుస్తుండగా రాఘవేంద్ర తన చేతులతో అతని నోరును మూశాడు. తన చేతులతో అతన్ని గొంతు నులిమి చంపివేశాడు.దాంతో ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని రహమతుల్లా శవాన్ని, వెంట తెచ్చుకున్న కత్తిని పక్కనే ఉన్న కాల్వలో పడేశారు.అక్కడి నుంచి రాఘవేంద్ర కురుమూర్తిలు కలిసి మోటార్ సైకిల్ పై వెళ్లిపోయారు.మృతుడి బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు హత్య కేసును చెందించారు.అనంతరం భర్తను హత్య చేయించిన భార్య పర్వీన్ బేగం, ప్రియుడు రాఘవేంద్ర, సహకరించిన కురుమూర్తిలను అరెస్ట్ చేసి రిమాడ్ కు తరలించినట్లు డిఎస్పీ వెల్లడించారు. మీడియా సమావేశంలో వనపర్తి సిఐ. కృష్ణ, పానగల్ ఎస్ఐ.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# తండ్రి మరణంలోను ఇంటర్ పరీక్షకు హాజరైన శివాని

**వెల్దండ, మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఇదమయ్య (48), అనారోగ్యంతో మృతి చెందడంతో అతని ముగ్గురు కుమార్తెలు ఒంటరిగా మారిపోయిన హృదయవిదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషించిన ఇదమయ్య, భార్యను రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో కోల్పోయి, తన ముగ్గురు కుమార్తెలు శిరీష (18), శివాని (16), అంకిత (12)లను తల్లిదండ్రులుగా ఎంతో బాధ్యతతో పోషించేవారు. ఇదమయ్య మరణం గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది. ప్రత్యేకంగా, అతని రెండవ కుమార్తె శివాని, తండ్రి మృతి వార్తను తట్టుకొని, తన ధైర్యాన్ని చాటుతూ తొలి సంవత్సర పరీక్షకు హాజరై, అనంతరం తండ్రి అంత్యక్రియలకు హాజరయ్యింది. చదువుపై ఉన్న మక్కువతో పరీక్ష రాసిన శివాని ధైర్యం ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులను ఎంతో ఆశ్చర్యపరిచింది. ఆమె తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.



# ఎండిపోతున్న పంటలతో తల్లడిల్లుతున్న రైతులు

**ఆలేరు ఆర్సీ, మార్చి 07** రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా నీళ్లు లేక ఎండిన పంట పొలాలు, తోటలు దర్శనమిస్తున్నాయని, పంటలు ఎండిపోయి రైతులు బోరున విలపిస్తున్నా అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం గుండాల మండలంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యాదాద్రి భువనగిరి జోన్ నూతన డిసిపిగా అక్షన్ష్ యాదవ్



**ఆలేరు ఆర్సీ, మార్చి 07 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రాచకొండ కమీషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర బదిలీ అయ్యారు. శుక్రవారం ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. రాజేష్ చంద్ర కామారెడ్డి ఎస్పీగా బదిలీ అవగా, హైదరాబాద్ కమిషనర్ పరిధిలోని సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న అక్షాంశ్ యాదవ్ ను భువనగిరి డీసీపీగా బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# నసర్లపల్లిలో ఆరోగ్య సమస్యలకు ఇటుక బట్టీల కారణం అంటూ గ్రామస్థుల ఆందోళన



**చింతపల్లి, మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నసర్లపల్లి గ్రామం చుట్టుముట్టి సుమారు 200 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల వల్ల గ్రామంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తూ అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఇటుక బట్టీల ఏర్పాటుకు సంబంధించిన అంశంపై పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు స్పందించకపోవడం గ్రామస్థులను నిరాశకు గురిచేసింది. ఎంఆర్వో, ఎంపిడీవో, ఆర్డీవో, కలెక్టర్ వంటి ఉన్నత అధికారులను సంప్రదించినా, ఎటువంటి పరిష్కారం కనబడలేదు. దీంతో గ్రామస్థులు హైదరాబాద్-నాగార్జున రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రహదారిపై సుమారు గంటపాటు కొనసాగిన ఆందోళన వల్ల వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో, పోలీసులు మరియు ఎంఆర్ఓ అక్కడకు చేరుకుని, సమస్య పరిష్కారం కోసం మంగళవారం రోజున మైనింగ్, పొల్యూషన్ బోర్డ్, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు తమ డిమాండ్లపై నిబద్ధతతో ఉన్నారని, వేయవలసిన చర్యలు తీసుకోకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపల్లి వెంకటయ్య, నల్ల శ్రీకాంత్, తోడేటి రవి, రాసిక శివ, షేక్ నజీర్ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు. నసర్లపల్లి గ్రామంలో ఇటుక బట్టీల కారణంగా కలిగిన ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్యను సమర్థంగా పరిష్కరించడం ద్వారా గ్రామ ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ ఉద్యోగుల జేఏసీతోనే పభుత్వ సంస్థల బలోపేతం





-రాష్ట్రంలో 10,954 జీపీఓల నియామకానికి క్యాబినేట్ ఆమోదం

-కొత్త డివిజన్లు, మండలాలకు 361 పోస్టుల మంజూరు

-33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు సైతం ఆమోద ముద్ర

-సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డిలను సన్మానించిన డీసీఏ, టీజీటీఏ.....

**హైదరాబాద్,మార్చ్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తెలంగాణ ఉద్యోగుల జేఏసీతోనే రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థల బలోపేతం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ సంఘాల నేతలు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం కొత్త పోస్టుల మంజూరు చేస్తూ ఉందన్నారు. గ్రామ స్థాయిలో 10,954 గ్రామ స్థాయి పరిపాలన అధికారులు (జీపీఓ), కొత్త డివిజన్లకు, మండలాలకు 361 పోస్టుల మంజూరు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు రాష్ట్ర క్యాబినేట్ గురువారం ఆమోద ముద్ర వేయడానికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి కృషి ఫలితమేనన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులకు, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ ను, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డిని సన్మాన కార్యక్రమం జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వైస్ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా అధ్యక్షురాలు రాధ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాతచౌహాన్, కోశాధికారి మల్లేశం, సీసీఎల్ఏ అధ్యక్షులు రాంబాబు, సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ధర్మన్‌గౌడ్, తదితరులు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ నిర్ణయంతో రెవెన్యూ శాఖ బలోపేతంతో పాటు క్షేత్రస్థాయిలో రెవెన్యూ సేవలు రైతులకు, ప్రజలకు మరింత చేరువ అవుతాయన్నారు. దూరాభారం తగ్గుతుందన్నారు. సేవలు వేగంగా అందుతాయన్నారు.

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సీసీఎల్ఏలో మహిళా దినోత్స వేడుకలను తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, డిప్యూటీ కలెక్టర్ల సంఘం, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, సీపీఎస్, తదితర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఆమనగల్, మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి శ్వేత రాము దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేష ప్రతిభ చూపిస్తున్న మహిళలను శాలువాతో సత్కరిస్తూ, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో కేకు కట్ చేసి, అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. మహిళా దినోత్సవానికి ప్రత్యేకంగా అలంకరించిన వేదిక, ఆహ్లాదకర వాతావరణం అందరినీ ఆకట్టుకుంది.

ఈ వేడుకలో ప్రణీత, అంజుమ్, హర్షియ, సుజాత, సంధ్య, అర్చన, అనూష, వేణు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మహిళా సాధికారతకు ప్రతిబింబంగా నిలుస్తూ, అందరిలో చైతన్యాన్ని నింపింది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 07(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మండల కేంద్రంలో కుక్కల రాజు అనారోగ్యం తో మరణించినందున వారి పార్థివ దేహానికి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.వారితో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కలిసిన మోతిలాల్ నాయక్

**వెల్దండ, మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాగాయిపల్లి గేటు వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ప్రజల తరఫున అడుగులు వేస్తూ, కల్వకుర్తి మరియు అచ్చంపేట బస్ డిపోలకు సంబంధించిన బస్సులను ఆ స్టేజీలో ఆపాలని కోరుతూ, వెల్దండ మండల కాంగ్రెస్ నాయకత్వం కీలక పాత్ర పోషించింది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి సహకారంతో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సూచనను రవాణా శాఖ సానుకూలంగా పరిగణించి, మహబూబ్‌నగర్ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్‌కు ఆదేశాలు పంపింది. ఈ బస్ స్టేజి ఏర్పాటుతో 10 గ్రామాల గిరిజన తండాల ప్రజలు ప్రయోజనం పొందనున్నారు. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత మహిళా బస్సు ప్రయాణ పథకాన్ని స్థానిక మహిళలు మరింతగా వినియోగించుకునేందుకు ఇది ఉపకరించనుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, రాగాయిపల్లి మాజీ సర్పంచ్ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రాగాయిపల్లిలో బస్ స్టేజి ఏర్పాటుకు తీసుకున్న చర్యలు ప్రజల రవాణా కష్టాలను తగ్గించడంలో కీలకంగా నిలుస్తున్నాయి.



# వెల్దండలో జంగిలి ఇదమయ్య మృతి





**– రాజకీయ నాయకుల పరామర్శ**

**వెల్దండ, మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఇదమయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతి దేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి రూ. 5000, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్ రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, సిమ్ముల తిరుపతిరెడ్డి, కొయ్యల పుల్లయ్య, శీను, మట్ట భరత్, రామస్వామి, గొడుగు చెన్నయ్య, జంగిలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా మృతుని కుటుంబాన్ని పరామర్శించి, రూ. 8000 ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన బిట్టు ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి రూ. 3000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, జంగిలి నిరంజన్, లింగమయ్య, జంగిలి ప్రసాద్, జంగిలి ఆనంద్, మంగళగిరి సత్యం తదితరులు పాల్గొన్నారు. బీజేపీ పార్టీ నాయకులు కూడా జంగిలి ఇదమయ్య కుటుంబాన్ని పరామర్శించి, మృతి దేహానికి పూలమాలలు అర్పించారు. బీజేపీ పార్టీ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 6000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, గుద్దటి రామస్వామి, విష్ణు గౌడ్, రామకృష్ణ, పెద్దయ్య, వెంకటేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో ఉద్యాన పంటల పైలెట్ ప్రాజెక్టు


**– రైతులతో వ్యవసాయ కమిషన్ ముఖాముఖి**




**యాచారం, మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాచారం మండల పరిధిలో ఉద్యాన పంటల పైలెట్ ప్రాజెక్టు అమలుకు సంబంధించి వ్యవసాయ ఉద్యానవన మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ఆదర్శ రైతులు, కూరగాయలు మరియు ఆకుకూరల సాగు చేసే రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, రామి రెడ్డి, గోపాల్ రెడ్డి, భూమి సునీల్ కుమార్, భవాని రెడ్డి, హార్టికల్చర్ మరియు అగ్రికల్చర్ అధికారులు కార్యక్రమాన్ని సఫలంగా నిర్వహించారు. రైతుల పంటల దిగుబడిని మెరుగుపరిచే విధానాల గురించి అవగాహన కల్పించడంతో పాటు, పైలెట్ ప్రాజెక్టు లక్ష్యాలను వివరించారు. రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ కూరగాయలు మరియు ఆకుకూరల సాగులో సమర్థతను పెంచేందుకు లభించిన సూచనలను ప్రోత్సహించారు. సాంకేతిక పద్ధతులు, మార్కెటింగ్ అవకాశాలను మెరుగుపరిచే దిశగా తగిన మార్గదర్శకాలను అందించారు. ప్రాజెక్టు ద్వారా రైతుల ఆదాయం పెంపొందించి, పంటల నాణ్యతను పెంచే లక్ష్యంతో చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం యాచారంలోని రైతులకు ఉద్యాన పంటల సాగులో ప్రగతిని చాటి చెప్పింది. రైతులు ఈ కార్యక్రమం ద్వారా తమ పంటల విషయంలో మరింత ఆత్మవిశ్వాసం పొందారని మరియు ప్రాజెక్టు వారికి కొత్త అవకాశాలను అందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతమయ్యేందుకు అందరి సహకారం అందించినందుకు అధికారులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

**–అమెరికా నుంచి వేరే దేశానికి వెళ్లిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్**



**హైదరాబాద్ మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అందజేసింది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉంటుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ ప్రణీత్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్ రావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కొద్దిరోజుల క్రితమే వీరంతా కూడా బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను విచారిస్తే ఇందులో రాజకీయ నేతల ప్రమేయానికి సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ కూడా అమెరికాకు పారిపోయారు. ఇప్పుడు అమెరికా నుంచి మరోదేశానికి పారిపోయారనే సమాచారం హైదరాబాద్ పోలీసులకు అందింది. రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చాక ఏ దేశంలో ఉన్నా కూడా వీరిద్దరినీ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

# నాసా వ్యోమగామలను భూమ్మీదకు తీసుకు వస్తాం

**–మస్క్‌కు బాధ్యత అప్పగించానన్న ట్రంప్**



**వాషింగ్టన్,మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లను త్వరలో భూమి మీదకి తీసుకువస్తామని అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రకటించారు. వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు 9 నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరు వ్యోమగాములు తిరిగి వచ్చినపుడు, వారిని పలకరించడానికి తాను సిద్ధంగా ఉంటానని ట్రంప్ అన్నారు. ఓవల్ ఆఫీసులో గురువారం కీలక ప్రకటన చేశారు. 'మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాం. తీసుకువెళ్లడానికి వస్తున్నాం' అని వ్యోమగాములకు సందేశం పంపామని అన్నారు. వారిని భూమిపైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి తీసుకువచ్చే బాధ్యతను ఎలన్ మస్క్‌కు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే రెండువారాల్లో మస్క్ వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకువచ్చే స్పేస్ ఎక్స్ క్యాప్సూల్‌ను సిద్ధం చేస్తున్నారని అన్నారు.

# అర్హులకు రేషన్‌కార్డులు ఇస్తాం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



**ఖమ్మం,మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ**



**గాంధీనగర్ మార్చి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహారా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు.